మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :313 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 13-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## వనజీవి రామయ్య మృతికి ప్రధాని మోదీ సంతాపం!



జీవితాంతం మొక్కలు నాటుతూ వన జీవిగా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ పేర్కొన్నారు మోదీ. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు.కాగా వనజీవి రామయ్య అంత్యక్రియలు రేపు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. జీవితాంతం మొక్కలు నాటి పెంచిన రామయ్య.. ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్నారు. కోటి మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వనజీవి రామయ్య మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. చెట్ల ప్రేమికుడు రామయ్య మృతిపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం!



పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం తెలిపారు. రామయ్య మరణం సమాజానికి తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రాగాడ సానుభూతి తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవి రామయ్య అని సీఎం రేవంత్ అన్నారు. ఆయన సూచించిన మార్గాలు నేటి యువతకు మార్గదర్శకం అని సీఎం రేవంత్ అన్నారు. పర్యావరణ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రాస్థిస్తున్నట్టు సీఎం రేవంత్ తెలిపారు.ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, వనజీవి రామయ్య

2లో

## మూసీ పునరుజ్జీవం పై అడుగులు



మూసీ నదికి తిరిగి ప్రాణం పోసే దిశగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఎటువంటి వ్యతిరేకత రాకుండా.. పునరుజ్జీవానికి పునాది పడేలా పకడ్బందీగా ప్లాన్ చేస్తోంది. బాపూఘాట్ వద్ద ప్రతిపాదిత గాంధీ సరోవర్, అలాగే మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న ఆధునిక బ్రిడ్జి నమూనాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మరి.. మూసీపై తెలంగాణ సర్కార్ ఎలా ముందుకు వెళ్లబోతుంది? పునరుజ్జీవానికి పునాది ఎక్కడ పడబోతుంది? మూసీ పునరుజ్జీవంను ప్రస్టేజ్‌గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం.. అందుకు తగ్గట్లే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే మూసీ పరివాహకంలో నిర్మాణాలకు చెక్ పెట్టిన సర్కార్.. ఇక నదీ గర్భంతో పాటు.. పబ్లిక్ విజబులిటీ కనిపించేలా పనులు చేయాలని చూస్తుంది. మూసీ పునరుజ్జీవం పూర్తయితే ఎలా ఉంటుందో చెప్పేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేసింది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవంపై కీలక ఆదేశాలిచ్చారు. ముందుగా.. బాపూఘాట్ దగ్గర ప్రతిపాదిత గాంధీ సరోవర్, మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న ఆధునిక బ్రిడ్జి పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి కన్సల్టెంట్లు రూపొందించిన నమూనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో సీఎంకి వివరించారు అధికారులు.

2లో

## ఈడీ నోటీసులు




న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా రూ.661 కోట్ల విలువచేసే స్థిరాస్తుల జప్తునకు నోటీసులు జారీ చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారంనాడు తెలిపింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణ కర్తగా ఉంది. స్థిరాస్తుల జప్తునకు సంబంధించి మూడు ప్రాంతాల్లో నోటీసులు అతికించినట్టు ఈడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీలోని ఐటీవోలో ఉన్న హెరాల్డ్ హౌస్, ముంబైలోని బాంద్రా ఏరియాలోని ప్రాంగణంలో, లక్నోలోని బిషేశ్వర్ నాథ్ రోడ్డులో ఉన్న ఏజేఎల్ బిల్డింగ్ వద్ద ఈ నోటీసులు అతికించినట్టు పేర్కొంది. ఢిల్లీ, లక్నో ప్రాంగణాలను ఖాళీ చేయాలని ఈ నోటీసులలో కోరింది. ముంబై బిల్డింగ్ వరకూ ఒక ఆప్షన్‌గా దాని అద్దెను ఈడీకి ట్రాన్స్‌ఫర్ చేసే వెసులుబాటు కల్పించింది. పీఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్ 8, రూల్ 5(1) కింద ఈడీ ఈ చర్యలు తీసుకుంది. 2023 నవంబర్‌లో ఈడీ ఈ ఆస్తులను జప్తు చేసింది.ఏజేఎల్, దాని యాజమాన్య కంపెనీ యంగ్ ఇండియా కంపెనీపై మనీ లాండరింగ్ కేసు ఇది. నేషనల్ హెరాల్డ్ కేసుగా ప్రచారంలో ఉంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు పబ్లిషర్స్‌గా ఏజేఎల్ ఉండగా, యంగ్ ఇండియాలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున మెజారిటీ షేర్లు ఉన్నాయి. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడిన రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో యంగ్ ఇండియన్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను ఈడీ విచారించి, వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది.

## సీఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్




సిద్దిపేట జిల్లా: రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెబుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో సరైన సమయంలో రైతుబంధు, రైతు భీమా ఇచ్చామని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) నంగూనూర్ మండలం రాజగోపాల్ పేటలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను హరీష్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. గత

2లో

## బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయానికి 3 నెలలు గడువు..



న్యూఢిల్లీ: రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా

2లో

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం!

మృతి సమాజానికి తీరని లోటుని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచిన వ్యక్తి రామయ్య అని హరీష్ రావు అన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్

కేసీఆర్ ప్రభుత్వం చనిపోయిన రైతులకు రైతు భీమా ఇచ్చిందని, కానీ రేవంత్ ప్రభుత్వం మాత్రం ఇవ్వడం లేదని చెప్పారు. వానకాలం పంటలకు ఉచిత విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వానికి ముందు చూపు లేక పచ్చి రొట్టె విత్తనాలను ఇవ్వడం లేదని అన్నారు. కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వడగళ్ల వర్షంతో నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని హరీష్‌రావు కోరారు.పంటల భీమా ఇస్తామని ఇంతవరకు రైతులకు పంటల భీమా ఇవ్వలేదని హరీష్‌రావు అన్నారు. గత యాసంగి పంట నష్టం 1350 ఎకరాలని ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భీమా పథకం మూడు నెలల నుంచి ఇవ్వడం లేదని అన్నారు. చనిపోయిన అన్నదాతల కుటుంబాలు రైతు భీమా కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి అలసిపోతున్నాయని చెప్పారు. అసలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భీమా ప్రీమియం కట్ట లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తోందని రైతుబంధు పథకాన్ని పూర్తిగా ఇవ్వడం లేదని హరీష్‌రావు మండిపడ్డారు.

రైతుబంధు పథకాన్ని వెంటనే రైతులు అందరికీ అమలు చేయాలని హరీష్‌రావు కోరారు. కేసీఆర్ హయాంలో చాలా విత్తనాలు సబ్సిడీలో ఇచ్చామని గుర్తుచేశారు. వానకాలంలో పచ్చి రొట్టె విత్తనాలు రైతులకు అందుబాటులో పెట్టాలని అన్నారు. కౌలు రైతుల కోసం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పెద్దపెద్ద మాటలు మాట్లాడారని.. ఇప్పుడు వారి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. కౌలు రైతులకు పంట నష్టం ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు రెండు రకాల నష్టం జరుగుతోందని.. రైతు బంధు రావడం లేదు.. పంటల భీమా కూడా రావడం లేదని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా చేస్తామని అసెంబ్లీలో బడ్జెట్ నిధులు కేటాయించి మొండి చేయి చూపిందని హరీష్‌రావు మండిపడ్డారు. భీమా చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని అన్నారు. పంటల భీమా చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం తప్పు అని విమర్శించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఏ రైతును అడిగిన 60శాతం రుణమాఫీ పూర్తి కాలేదని అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు. అందరికీ రుణమాఫీ కాలేదనీ తాను అసెంబ్లీలో అడిగితే భట్టి విక్రమార్క వందశాతం పూర్తి అయిందని అన్నారని చెప్పారు. తాను వందశాతం రుణమాఫీ అయితే ముక్కు నెలకు రాస్తానని భట్టి నియోజకవర్గం మధిరలో రైతులను అడుగుదామా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

సిద్ధిపేట జిల్లాలోనే 12వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని హరీష్‌రావు అన్నారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి చేయకుంటే రేవంత్ రెడ్డికి పాపం తగులుతుందని విమర్శించారు. ఇప్పటికైనా సంపూర్ణ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు మండలంలో సుమారు 5300 మంది రైతులకు రుణమాఫీ అయిందని.. మిగతా 7352మందికి రుణమాఫీ కాలేదని చెప్పారు. ఒకవంతు రుణమాఫీ చేశారు.. రెండు వంతులు ఎగ్గొట్టారని విమర్శలు చేశారు. రైతులు చనిపోయి నెల రోజులు అయిన భీమా రావడం లేదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో వందల ఎకరాల్లో రేవంత్ రెడ్డి చెట్లు నరికారని విమర్శించారు. రేవంత్ నిర్ణయం వల్ల అధికారులు బలవుతున్నారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అన్నదాతలను టార్గెట్ చేస్తూ దొంగల హల్ చల్

**మలికుదుర్ల గ్రామంలో రెచ్చిపోతున్న దొంగలు మల్లికుదుర్ల గ్రామంలో వరుస దొంగతనాలు , బాధితులు స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు**



వేలేరు ఏప్రిల్ 12 నమస్తే హైదరాబాద్

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో రోజురోజుకు రెచ్చిపోతున్న దొంగలు ఇటీవల కాలంలో గ్రామంలో వరుస దొంగతనాలతో రైతులకు కంటినిండా కునుకు లేకుండా పోయింది. గ్రామానికి చెందిన బక్క సంపత్ యాదవ్ మక్కలు పట్టించి తేమకోసం ఊర చెరువు సమీపంలో బండపై ఆరబెట్టాడు రోజు మాదిరిగానే సాయంత్రం వేలలో మక్కలు నేర్పి ఇంటికి వచ్చాడు . శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాదాపు పది క్వింటాళ్ల వరకు అపహరించారు వీటి విలువ దాదాపు 25 వేల రూపాయలు వరకు ఉంటుందని తెలిపారు. ఆరుగాలాల పంట చేతికందే సమయానికి దొంగల బీభత్సంతో దిగాలు చెందుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. గ్రామంలో వరుస దొంగతనాలు జరుగుతున్న పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదని పోలీసులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మూసీ పునరుజ్జీవంపై అడుగులు

మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. ఈలోగా.. అవసరమైన సర్వేలు, నివేదికలు, డిజైన్లతో కూడిన పూర్తిస్థాయి డీపీఆర్‌ను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన మీరాలం బ్రిడ్జిని అద్భుతంగా రూపొందించాలని సీఎం సూచించారు. మీర్ ఆలం ట్యాంక్‌లోని మూడు ఐలాండ్లను సింగపూర్ తరహా పర్యాటక కేంద్రాలుగా మార్చాలని నిర్ణయించారు. వీటిని పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయాలన్నారు. బర్డ్స్ పారడైజ్, వాటర్‌ఫాల్స్ లాంటి ఆకర్షణీయమైన వాటితో పాటు వెడ్డింగ్ డెస్టినేషన్స్, అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్, బోటింగ్, రిసార్ట్‌లు, హోటల్స్ అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

నీటి ప్రవాహాన్ని, లభ్యతను దృష్టిలో ఉంచుకొని డిజైన్లు రూపొందించాలని సూచించారు సీఎం రేవంత్. హైడ్రాలజీ, పర్యావరణ అంశాల్లో నిపుణుల సలహాలతో సర్వేలు జరిపించి, అవసరమైన అనుమతులు పొందాలన్నారు. మీరాలం ట్యాంక్ పక్కనే ఉన్న జూ పార్క్‌కు ఈ అభివృద్ధిని అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. జూ అధికారులతో చర్చించి, నిబంధనల మేరకు జూ పార్కును అప్‌గ్రేడ్ చేయాలని సీఎం రేవంత్ అన్నారు.

మూసీ పునరుజ్జీవంపై ముందుకే తప్ప వెనకడుగు వేసే ప్రసక్తే లేదంటున్నారు సీఎం రేవంత్. మూసీ పక్కన అభివృద్ధి ఎలా ఉండబోతుందనేది కళ్లకు కట్టేలా నిర్మాణాలు చేయాలని నిర్ణయించారు. వీటి ద్వారా ప్రజామోదం పొంది.. మూసీ పునరుజ్జీవంను పూర్తి చేయాలని చూస్తున్నారు.

# బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయానికి 3 నెలలు గడువు..

నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సుచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది.కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది.

# శోభాయమానంగా సాగిన హనుమాన్ జయంతి ర్యాలీ

## శోభాయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న హిందూ యువత

## జై శ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో మారుమోగిన నగర వీధులు

కాజిపేట్ ఏప్రిల్ 12 నమస్తే హైదరాబాద్





హనుమాన్ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వరంగల్ మహానగరంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయయాత్ర శోభాయమానంగా సాగింది. ఈ శోభాయాత్రను పురస్కరించుకుని ఓరుగల్లు నగర వీధులన్ని కాషాయ కలను సంతరించుకున్నాయి. హనుమాన్ చాలీసా పారాయణంతో శోభాయాత్రను ప్రారంభించగా...

హిందూ యువత పెద్ద ఎత్తున పాల్గొని జై శ్రీరామ్ జై హనుమాన్ భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. వీహెచ్పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చైత్ర పౌర్ణమి రోజున వరంగల్ రంగశాయిపేట నుండి యాత్రను ప్రారంభించి హనుమకొండ పద్మాక్షి దేవాలయం సమీపంలోని హనుమద్గిరి వరకు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చాముండేశ్వరీ అనుగ్రహ పీఠాధిపతి శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి స్వామి హజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, వీహెచ్పీ, హిందూ సంఘాల నేతలు మాట్లాడుతూ... సనాతన భారతీయ జీవన విధానంలో వసుదైన కుటుంబం భావనతో మన ధర్మం కొనసాగుతుందని... విశ్వజన సంక్షేమం, విశ్వహిందూ లక్ష్యం అనే నినాదంతో పరిషత్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ధైర్యం శక్తి సామర్థ్యాలకు హనుమంతుడు ప్రతీక అని, తన బలపరాక్రమాలతో రామకార్యాన్ని సులభతరం చేసిన హనుమాన్ శక్తి యుక్తులు అపారమైనవని అన్నారు. నేటి రోజుల్లో హిందూ ధర్మంపై పెచ్చుమీరుతున్న విధర్మీయుల అకృత్యాలను ఎదుర్కోవడానికి హిందూ సమాజం దృడంగా ఉండాలని, హిందూ సమాజం సంరక్షణ కోసం ప్రతీ హిందువు హనుమంతుడి నుండి స్ఫూర్తిని పొందాలని పిలుపునిచ్చారు. విధర్మీయులు, విదేశీ దురాక్రమణ దారుల దాడుల నుండి మన పూర్వికులు సనాతన ధర్మాన్ని కాపాడుకుంటూ వస్తున్నారని మతం మరణం కంటే ప్రాణాలు వదిలేయడమే మంచిది అంటూ ప్రాణాలకు త్యాగాలకు సిద్ధపడిన ఛత్రపతి శంభాజీ మహారాజ్ లాంటి వారిని హిందూ యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు వరంగల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కేసిరెడ్డి జైపాల్ రెడ్డి స్వాగత ఉపన్యాసం చేయగా కార్యక్రమంలో విహెచ్పి జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ కొల్లూరి ఆదిత్య సాయి పరిషత్ ఉపాధ్యక్షులు నేలకొండ భాస్కరరావు ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందాల చందర్ బాబు సహకార దర్శి శ్రీరామ్ ఉదయ్ అలకట్ల సాయి సందీప్ రెడ్డి నాగుల ప్రసాద్ నాగరాజు తాళ్లపల్లి రమేష్ బొమ్మ నాగరాజు ఓంకార్ దుపెల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# వరదనీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ పరిధిలోని హై టెన్షన్ లైన్ లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణ పనులు చేపట్టే పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో పరిసర ప్రాంత కాలనీలు ముంపుకు గురి కాకుండా వరదనీటి కాలువ పనులను చేపట్టడం జరుగుతుందని, త్వరలోనే వరద నీటి కాలువ పనులను చేపట్టి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ సంతోష్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో పోషణ...పక్వాడి కార్యక్రమం

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 12: తుంగతుర్తి ఐసిడిఎస్ పరిధిలోని గానుగుబండ మరియు తూర్పు గూడెం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ మంగ మరియు పల్లె దవాఖాన డాక్టర్ తేజ హాజరై మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ అనేది ప్రతి సంవత్సరం ఏప్రిల్ 8 నుండి 22 వరకు నిర్వహించే ఒక కార్యక్రమం అన్నారు.ఇది పోషకాహారం గురించి అవగాహన కల్పించడానికి మరియు తల్లి ,బిడ్డల ఆరోగ్యానికి అవసరమైన పోషకాహారం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం నిర్వహించబడుతుందన్నారు.పోషన్ పక్వాడ 2025 అనేది కేవలం అవగాహన ప్రచారం మాత్రమే కాదు ఇది పోషకాహారం ఒక తల్లి ఒక బిడ్డ ఇద్దరు ఒక సమయంలో ఒక భోజనంగా మార్చే ఉద్యమం అధునాతన సాంకేతికతతో అంగన్వాడీ కార్యకర్తలను శక్తివంతం చేయడం మరియు సంఘాలను భాగస్వామ్యం చేయడం ద్వారా భారతదేశం ఆరోగ్యకరమైన బలమైన తరం దిశగా ధైర్యమైన అడుగులు వేస్తుంది అనడానికి ఈ పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బిడ్డకు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ 1000 రోజులంటే కడుపులో ఉన్నప్పటి నుండి రెండేళ్ల నిండే వరకు గడిచే దశ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. మొదటి 1000 రోజుల్లో బిడ్డ బరువు, ఎత్తు అత్యంత వేగంగా పెరుగుతాయని 80 శాతం మెదడు అభివృద్ధి ఈ 1,000 రోజుల్లోనే పూర్తవుతుందని మరియు



రోగనిరోధక శక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు.. కాబట్టి గర్భిణీలుగా ఉన్నప్పటి నుండి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు అంగన్వాడీ పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు ప్రతి ఒక్క మహిళ రాగులు, సజ్జలు, కొర్రలు మొదలగు చిరు ధాన్యాలలో ఐరన్, పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరు ధాన్యాలు తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మంగ అంగన్వాడి టీచర్లు గుండగాని శోభ, బింగి జ్యోతి, పోలేపాక అంజలి ఆయాలు డి మణెమ్మ ,ఏ ముత్తమ్మ ,ఏఎన్ఎంలు

టీ జయమ్మ ,కే స్వర్ణలత , ఆశా కార్యకర్తలు సిహెచ్ నాగమణి, ఎం శ్రీదేవి ,పల్లె డాక్టర్ తేజ, కిశోర బాలికలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ పరిధిలోని "ట్రాడ్ ఐ సెక్యూరిటీ అలియాన్స్ సర్వీసెస్" కంపెనీ లో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, జితేందర్ కుమార్ సెక్యూరిటీ కార్మికుడు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ కు రావలసిన గత సంవత్సరం అక్టోబర్ నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా ట్రాడ్ ఐ సెక్యూరిటీ ఆలియన్స్ సర్వీస్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను నిర్లక్ష్యం చేస్తూ పంపించేవాడు సెక్యూరిటీ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన ట్రాడ్ ఐ సెక్యూరిటీ అలియాన్స్ సర్వీసెస్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి గత సంవత్సరం అక్టోబర్ నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ గార్డ్ జితేందర్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరి పోటీలను వెంటనే నిలిపివేయాలి

## పేర్ల మల్లమ్మ పిఓడబ్ల్యూ నాయకులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 12: హైదరాబాదులో జరుగుతున్న 72వ ప్రపంచ సుందరి పోటీలను వెంటనే నిలిపివేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (%ూూఔ%) తుంగతుర్తి డివిజన్ నాయకులు పేర్ల మల్లమ్మ, యేష మల్ల భాగ్యమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిస్తూ శనివారం సంగెం గ్రామంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హైదరాబాదులో నిర్వహిస్తున్న 72వ ప్రపంచ సుందరి పోటీలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు మహిళా లోకానికి అవమానకరమని అన్నారు. లక్షలాది ప్రజల ముందు కొంతమంది మహిళలను అర్ధ నగ్నంగా ప్రదర్శన చేయించి, శారీరక కొలతలు వేసి ప్రపంచ సుందరిగా ప్రకటించడం అంటే మాతృమూర్తులను అవమానించడమేనని వారు అభిప్రాయపడినారు. ఈ పోటీలను నిర్వహించడం వలన, పర్యాటక శాఖ అభివృద్ధి చెంది ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. మహిళల శారీరక అంగాలు ప్రదర్శించడం, మద్యం అమ్మడం తప్ప ప్రభుత్వానికి వేరే ఆదాయ మార్గాలు లేవా? అని వారు ప్రశ్నించారు. విద్య వైద్య సాంకేతిక రంగాలలోని టెక్నాలజీని మహిళలకు అందించడం ద్వారా సాధికారత సాధించవచ్చునని వారు ప్రభుత్వానికి సూచించినారు. అంతేకాకుండా ఆర్థిక,రాజకీయ, ఖగోళ శాస్త్ర పరిజ్ఞానం మహిళలకు అందించడం ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచవచ్చునని సూచించినారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు మల్యాల లక్ష్మి, జటంగి సైదమ్మ,గున్న గోపమ్మ, వీరబోయిన గంగమ్మ, ఉప్పుల లక్ష్మమ్మ, ఉప్పుల రాములమ్మ, యేష మల్ల ధనమ్మ, జటంగి మల్లమ్మ, జటంగి సైదమ్మ, నాగమ్మ, జటింగ వీరమ్మ, జటంగి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):బాలానగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ లో పలు హనుమాన్ ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో అలాగే సాయి నగర్ దాసరి శంకర్ రెడ్డి మరియు శివాజీ చౌక్ వద్ద ఎర్రోళ్ల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభయాత్ర లో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శోభయాత్ర కమిటీ సభ్యులు రాజేశ్వరరావు ఘన స్వాగతం పలికి సన్మానించారు, అనంతరం యాత్రలో కొద్దిసేపు రాజేశ్వరరావు నడిచి యాత్రలో పాల్గొన్న వారందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు , తదితరులు పాల్గొన్నారు.





# గురుకుల ఫలితాల్లో మెరిసిన వెంపటి పాఠశాల విద్యార్థులు

- **గురుకులాలకు 15 మంది విద్యార్థులు ఎంపిక**
- **ఎంపికైన విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నర్సమ్మ, ఉపాధ్యాయ బృందం**




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 12: ఐదో తరగతి ప్రవేశానికి ప్రకటించిన గురుకుల ఫలితాల్లో తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల నుంచి 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైనా విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నర్సమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని విద్యార్థి దశ నుంచి ఉన్నత విలువలతో కష్టపడి మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులుగా నిలవాలని విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే పాఠశాల స్థాయి నుంచి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన కృషి చేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య మల్లెపాక రవీందర్ ,గట్టు మాధవి, బండారు భవాని ,నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, గుండ్ల ఆంజనేయులు, మాలోతు కృష్ణ, శీలోజు రమాదేవి పాల్గొన్నారు

## బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ : జగదీశ్వర్ గౌడ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని, హనుమన్ జన్మోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. హనుమాన్ జన్మోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో బాపు నగర్, తారానగర్, గంగారాం హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే శోభయాత్రలో భాగంగా హుడా కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని శోభాయాత్రగా వచ్చే భక్తులకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు నియోజకవర్గం పరిధిలోని అనేక హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి శక్తికి విశ్వరూపం, రామభక్తికి ప్రతిరూపం ఆంజనేయుడిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులను స్వీకరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రామ భక్తుడైన హనుమంతుడు మహా శక్తిమంతుడని, సకల జనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం అని, అలాంటి హనుమ మన జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని అన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముందుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో.. అక్కడ హనుమంతుడు ఉంటాడు. ఆయనను మించిన భక్తులు లేడంటూ శ్రీ రామచంద్రుడు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి హనుమంతుడు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల



శ్రీనివాస్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్, రఘునాథ్, లక్ష్మణ్ గౌడ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను విజయవంతం చేయండి



తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి): తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రాంతంలో తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీ ల రాజ్యస్థాపనకై, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, ప్రభుత్వంపై పోరాటానికై ధర్మసమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ చేస్తున్నటువంటి ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాన్ని పూలే చౌరస్తా లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్ మహరాజ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నాడు అదిలాబాద్, డైట్ కాలేజ్ గ్రౌండ్ లో ప్రారంభమయ్యే సభకు మండల కేంద్రం నుండి వివిధ ప్రజా సంఘాల నాయకులు, అగ్రకుల ప్రజాస్వామిక వాదులు, వివిధ పార్టీలలో పనిచేస్తున్నటువంటి మేధావులు, విద్యావంతులు అందరూ డాక్టర్ విశారదన్ మహరాజ్ చేస్తున్నటువంటి మాభూమి రథయాత్ర కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభ్యులు జనగం సోమయ్య, నను బాల మల్లయ్య యాదవ్, చారి, బుషిపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు...

### శోభా యాత్ర ప్రారంభించిన రవికుమార్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో శ్రీ హనుమాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని శోభయాత్ర ప్రారంభించారు.అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముని పట్ల హనుమంతునికి ఉన్న అచంచలమైన భక్తి మనందరికీ ఆదర్శం, భక్తి ఉంటే ఎంతటి కష్టమైనా సులువుగా దాటగలమని ఆయన జీవితం మనకు నేర్పుతుంది. ఆయన ధైర్యం, సాహసం అసామాన్యం. ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా పోరాడే తత్వాన్ని మనం ఆయన నుండి నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, సీనియర్ నాయకులు చంద్రమోహన్, కిషోర్ ముదిరాజ్, కేశవులు, పుట్ట వినయ్ గౌడ్ , రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతం చేసిన అంగన్వాడి టీచర్ సాలమ్మ

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం మొండి చింత తండ గ్రామాల్లో అంగన్వాడి కేంద్రంలో శనివారం గర్భిణులకు శ్రీమంతం చేసిన అంగన్వాడి టీచర్ సాలమ్మ. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గర్భిణ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడి నుండి పొందే సేవలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని. కాలానికి అనుగుణంగా దొరికే పండ్లు తీసుకుంటూ మరియు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీజనల్ వారికి వచ్చే మలేరియా. డెంగ్యూ జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ. శుభ్రతలు పాటించాలని ప్రతి ఒక్కరు ఆకుకూరలు ఆకుపచ్చ రంగులో కల కాయగూరలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. అయోడిన్ ఉప్పుని వాడాలని బెల్లంతో ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని ప్రతి ఒక్క గర్భిణి నాలుగు సార్లు గవర్నమెంట్ హాస్పిటల్ లో చెకప్ లు చేయించుకోవాలని రెండు సంవత్సరాలు ఆరు నెలల నిండిన ప్రతి పిల్లలని అంగన్వాడి కేంద్రంలోని చేర్పించాలని. ప్రైవేట్ స్కూల్లో కు దీటుగా అంగన్వాడి లోనే పిల్లలకు విద్య బోధన అందిస్తున్నాం . ఆటపాటలతో పిల్లల మెదడుకు భారం లేకుండా సులువుగా విద్యను అభ్యసించడం ప్రతి పిల్లలు అభివృద్ధికై అంగన్వాడి తోడ్పడుతుందని తెలియజేసిన అంగన్వాడి టీచర్ సాలమ్మ. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ వర్కర్ జ్యోతి, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు





## గ్రామాల మీద పడి పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ ఫైనాన్సులు-అధిక.వడ్డీలు .అక్రమ కేసులు

నమస్తే హైదరాబాద్ : ఆస్తులు మ్యారేజ్ చేసుకొని అధిక.వడ్డీలకు లోన్లు ఇ %అఅ%స్తూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలను దోచుకుంటున్నాయి ప్రైవేట్ ఫైనాన్సులు . ప్రజల అవసరాలను ఆసరాగా గమనించి ఇండ్లు .జాగాలు. ప్లాట్లు . ఇలా స్థిరాస్తులు మరీడిగేజ్ చేసుకొని అధిక వడ్డీలకు రుణాలు ఇస్తూ గ్రామీణ ప్రజలను నిలువునా దోచుకుంటున్నాయి ప్రవేట్ ఫైనాన్సులు. ప్రభుత్వాలు లోన్స్ ఇవ్వడం మనేయడం తో ప్రైవేట్ వారిని ఆశ్రయిస్తున్నారు. ప్రజలు ఇదే అదనుగా భావించిన ప్రైవేట్ ఫైనాన్సులు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తూ పేద లను నిలువునా దోచుకుంటున్నాయి . ఇక దుర్మార్గ మైన విషయం ఏమిటంటే రుణం తీసుకున్న వారి నుండి ఓ వైపు లోన్ కోసం ఆస్తులు మార్టిగేజ్ చేసుకుంటున్నారు . ఇది చాలదన్నట్లు ఇంకా బ్యాంకు యొక్క కాలి చెక్కులు తీసుకొని చెక్ బౌన్స్ కేసులు వేస్తున్నారు . రుణం ఇచ్చేవాడు ఎలాగూ ఆస్తులు తనక పెట్టుకుంటున్నారు . ఇంకా కాలి చెక్కులు తీసుకొని రుణ మొత్తాన్ని చెక్ బౌన్స్ కేసులు వేస్తున్నారు . ఎలాగూ ఆస్తులు తనక పెట్టుకుంటున్నారు. ఇంకా కాలి చెక్కులు ఎందుకు తీసుకోవాలి .ఇది ప్రైవేట్ ఫైనాన్స్ ల ఇల్లీగల్ చర్యలు కావా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. రుణం తీసుకున్నవారు 75 శాతం రుణాలు చెల్లిస్తున్న కొన్ని సార్లు అనుకొని పరిస్థితిలో ఈ ఎం ఐ లు. లేట్ అవుతే రుణ గ్రహీతల పై అక్రమంగా చెక్బౌన్స్ కేసులు వేస్తున్నారు . ప్రైవేట్ ఫైనాన్స్ వారు ఈ ఎం ఐ అమౌంట్ కొంచం ఉన్నప్పటికీ లోన్ మొత్తం పై చెక్ బౌన్స్ కేసులు.వేస్తూ మరోవైపు ఆస్తులపై కేసులు వేస్తూ రుణగ్రహీతలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు . ప్రైవేట్ ఫైనాన్స్ వారు. ఒకప్పుడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సీ ఎం గా ఉన్నప్పుడు ప్రైవేట్ ఫైనాన్సులు ప్రజలను దోచుకుంటుంటే అప్పటి ప్రభుత్వం ప్రైవేట్ ఫైనాన్సులను కొంత వరకు నియంత్రించారు . ఇప్పుడు గ్రామ గ్రామ నా ప్రైవేట్ ఫైనాన్సులు అప్పులు ఇస్తాము అంటూ తిరుగుతూ ప్రజల ఆస్తులు మార్టిగేజ్ చేసుకొంటూ . అక్రమంగా కాలి చెక్కులు తీసుకొంటూ అధిక వడ్డీలతో ప్రజల డబ్బును దోచుకుంటున్నారు ఒక్కో ఫైనాన్స్ 25 శాతం నుండి 40 శాతం వరకు వడ్డీలు వసూలు చేస్తున్నట్లు రుణ గ్రహీతలు పేర్కొంటున్నారు ఒక్క సంగారెడ్డి పట్టణం లోనే 200 పైగా ప్రైవేట్ ఫైనాన్సులు ఉన్నట్లు సమాచారం జోగిపేట నారాయణఖేడ్ మెదక్ జహీరాబాద్ ఇలా అన్ని ప్రాంతాల్లో అధిక.వడ్డీలకు రుణాలు ఇస్తూన్నారు లోన్ తీసుకున్నవారు 75 శాతం రుణాలు చెల్లించి కొన్నిసార్లు రుణాలు కట్టని సమయాల్లో అక్రమంగా ఫైనాన్స్ వారు తీసుకున్న చెక్కుల ను రుణమొత్తాన్ని చెక్కు బౌన్స్ లుగా చూపిస్తూ పేదలపై అక్రమంగా కేసులు వేస్తున్నారు. ఇంకా సకాలంలో ఈ ఎం ఐ కట్టని వారిపై అధిక పెనాల్టీలు వేస్తూ పేద ప్రజల రక్తాని తాగుతున్నారు. ప్రైవేట్ ఫైనాన్సులవారు ఓవైపు చెక్కులపై రుణమోతాన్ని చెక్ బౌన్సుగా చూపిస్తూ అక్రమ కేసులు వేస్తూ రుణాలు తీసుకున్నవారికి నరకం చూపిస్తున్నారు ఆస్తులు మార్టిగేజ్ కేసు .చెక్ బౌన్స్ కేసు ఇలా రెండు కేసులు పెట్టడం చట్టవిరుదం కాదా అంటున్నారు ప్రజలు రుణాలు ఇచే తప్పుడు ఒకమాట తర్వాత ఒకలా ప్రవర్తిస్తున్నారు ఫైనాన్సుల వారు . ఏది ఏమైనా ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ప్రైవేటు ఫైనాన్స్ ల ఆగడాలు అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉ ందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు . ఒక విషయం ఏమిటంటే . ఈ ప్రైవేట్ ఫైనాన్స్ జలగలు ప్రెస్ రిపోర్టర్స్ కు .ఇంకా లాయర్లకు లోన్లు ఇవ్వరు ఎందుకంటే వీరి ఆగడాలు బయట పడతాయని ఈ జలగల అభిప్రాయం కావచ్చు ఏది ఏమైనా ప్రజలు ప్రైవేట్ జలగ ఫైనాన్స్ లకు దూరంగా ఉ ండటం ఎంతైనా మంచిది

## వాక్ఫ్ బోర్డు సవరణ చట్టం బిల్లును ఆపేయాలి




తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):తిరుమలగిరి మండలంలోని కేంద్ర ప్రభుత్వం వాక్ఫ్ సవరణ చట్టం బిల్లు అపి వేయాలని,బిల్లుకు వేతురేకంగా ముస్లిలకు మద్దతుగా సిపిఐ పార్టీ ధర్నా చేపట్టడం జరిగింది.ఈ ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్డి ఫయాజమియా మాట్లాడుతూ వాక్ఫ్ బోర్డు చట్టం వల్లన ముస్లిం సోదరులకు అన్యాయం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం వాక్ఫ్ బోర్డు బిల్లును వెంటనే నిలిపివేయాలి అని, కేంద్ర ప్రభుత్వన్ని కోరారు.ఈ కార్యక్రమం లో తొండ గ్రామ శాఖ కనుక అశోక్. జంపాల శ్రీను. జంపాల మల్లయ్య. ముస్లీమ్ సోదరులు ఎండి జబ్బార్, ఎండి అబ్దుల్ సలీం, ఎస్డి అబ్బాస్, ఎండి శేకిల్, సాదిక్, ఖలీం, జాహద్ అలీ,జహీర్, అల్తాఫ్ బాబర్, సుభాన్, ఎగ్బాల్, సయ్యద్ పాషా,హఫీజ్ షబ్,రహిమాన్ తదితరులు పాలుగోన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ స్థాయి సన్నాక సమావేశం

నమస్తే హైదరాబాద్ :
బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ గారి పిలుపుమేరకు చలో వరంగల్ బహిరంగ సభ ఉప్పల్ నియోజకవర్గం స్థాయి సన్నాక సమావేశం మల్లాపూర్ డివిజన్ విఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు అధినేత కేసిఆర్ పిలుపుమేరకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని వారు దశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ %దీ=ా% పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి గారు ,ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్లో నుండి ఉద్యమ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా అధ్యక్షురాలు మహిళ నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కుటుంబ సమేతంగా... గట్టుపల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ..

### తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్, జర్నలిస్ట్ చిక్కిరి.శ్రీకాంత్



రాయల్ పోస్ట్ న్యూస్ మహేశ్వరం ఏప్రిల్ 12/ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో... సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కుటుంబ సమేతంగా... స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది

జర్నలిస్టు చక్కెర శ్రీకాంత్ మాట్లాడుతూ.... అతి తొందరలోనే... తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న నేను... మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ సరూర్నగర్. మండలాల్లో అతి త్వరలో కమిటీలు ఏనున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు... ఇప్పటికే మహేశ్వరం కందుకూర్ బాలాపూర్. సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. సరూర్నగర్ కి సంబంధించి ఆసక్తి గలవారు ఎవరైనా ఉంటే ముందుకు వస్తే.. తెలంగాణ అసైన్డ్ భూమీ సమితి మండల అధ్యక్ష పదవి కమిటీ వేయడం జరుగుతుంది కాబట్టి తెలియపరచవలసిన కోరుతున్నాం..

## తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టాలి




### తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలి..
### యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు...
### బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్

నమస్తే హైదరాబాద్ :
యువత, విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు వడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు,సామజిక వేత్త, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాది%శీ%చవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు ని కలు చేయవద్దని తెలిపారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులు, పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.

## గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలోహన్మాన్ జయంతి సందర్భంగా భక్తుల కు మజ్జిగ పంపిణి...

### ముఖ్య అతిగా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ

నమస్తే హైదరాబాద్ : భువనగిరి పట్టణం లోని స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద గుర్రాల ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో హన్మాన్ జయంతి సందర్భంగా భక్తులు కు మజ్జిగ పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ గారు పాల్గున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమలొ చేస్తున్న ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరియు కరోనా సమయం లొ ఎన్నో సేవా కార్యక్రమం చేసారు అని తెలిపారు ఈ కార్యక్రమం లొ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు. బర్రె జహంగీర్. తాంగేళ్లపల్లి రవి కుమార్. కూర వెంకటేష్. ఈరపాక నర్సింహా. వాడిచార్ల కృష్ణ యాదవ్. తాడూరి నర్సింహా. సతీష్.గ్యాస్ చిన్న. హీరకర్ రమేష్.తదితరులు పాల్గున్నారు



## చలో వరంగల్ రజతోత్సవ భారీ బహిరంగ సభ పోస్టర్ రాజాపేట లో ఆవిష్కరణ...



నమస్తే హైదరాబాద్ : ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాఎల్కతుర్తి లో జరిగే కెసిఆర్ గారి భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున పార్టీ శ్రేణులు కదలి రావాలని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారు పిలుపునివ్వడం జరిగినది... దీనికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల పార్టీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాగూర్ ప్రమోద్ సింగ్ ఎర్ర గోకుల జస్వంత్, పల్లె సంతోష్ గౌడ్ గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్ గొల్లూరి శ్రీకాంత్, షాగర్ల పరమేష్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేష్ అబ్దుల్ ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్యకు ఘన నివాళులు....

నమస్తే హైదరాబాద్ :
ఆత్మకూర్ (యం) మండల కేంద్రం లో ఈరోజు ఖమ్మం లో మరణించిన ప్రకృతి ప్రేమికులు పద్మశ్రీ వనజీవి రామయ్య చిత్ర పటానికి పర్యావరణ ప్రేమికులు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

తన జీవితంలో కోటికి పైగా మొక్కలు నాటిపచ్చదనానికి నిలువెత్తు రూపం అయినా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మరణం బాధాకరం అని భవిష్యత్ తరాలు బాగుండాలనే తపన, తాపత్రయం%ొా% పల్లెలు, పట్టణాలు, రహదారులు పచ్చదనంతో నిత్యం నిండుగా కనిపించాలని వయసుతో నిమిత్తం లేకుండా కోటికి పైగా మొక్కలు నాటిన వనజీవి రామయ్య మరణం



పర్యావరణ పచ్చదనానికి తీరని లోటు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో పర్యావరణ ప్రకృతి ప్రేమికులునల్ల చంద్ర స్వామి మాదిగ, కానుగంటి శ్రీశైలం, ఎలిమినేటి నగేష్, కౌకుంట్ల మధు సూదన్ రెడ్డి, పైళ్ల పద్మా రెడ్డి, శ్రీధర్,కసరాబోయిన సత్తయ్య, బత్తిని నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

NH paper 13-04-25 (4).pmd 5 4/13/2025, 1:55 AM

## గజ్వేల్ లో...వక్ఫ్ బోర్డు చట్టం సవరణకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన





**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా శనివారం గజ్వేల్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ నూతనంగా తెచ్చిన చట్టంతో వక్ఫ్ బోర్డ్ భూములు పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని విమర్శించారు. అయితే కేంద్రం వక్ఫ్ బోర్డు నూతన చట్టాన్ని విరమించుకునే వరకు సిపిఐ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు కలుపుకొని ఆందోళనలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా కేంద్రలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి పదేండ్లు కాగా, ప్రతి ఏటా ఇస్తానన్న కోటి ఉద్యోగాలు ఏమయ్యాయిని నిలదీశారు. పదేండ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, గ్యాస్ సిలిండర్ రేటు పెంచి పేదల నడ్డి విరిచినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రైతులకు మద్దతు ధర ఇస్తానని చెప్పి నల్ల చట్టాలు తెచ్చిన బిజెపి సర్కార్ అన్నదాతలకు పూర్తిగా అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. అధికార%శీ% అడ్డుపెట్టుకొని కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాల పేరిట విడదీస్తున్న బిజెపి సర్కార్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ, కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, చింత శ్రీను, కానుగుల రమణాకర్, హమాలి కార్మికులు మల్లేశం, బోల్ల సాయిలు, మొట్ట శీను, జోగు లక్ష్మణ్, సత్తయ్య, శంకరయ్య, రామచంద్ర స్వామి, పిట్ల ఎల్లం, దాసరి రాజయ్య, మెతుకు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... కబడ్డీ క్రీడా పోటీలు

### కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** మహనీయుల జయంత్యోత్సవాల సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లిలో అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ చాంపియన్ షిప్ ట్రోఫీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పురుషుల విభాగంలో జిల్లా స్థాయిలో 26 మండాలాలు నుండి క్లబ్ టీంలు, మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో పది జిల్లాల నుండి ఆహ్వానిత కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత యువతలో చక్కటి ప్రతిభ దాగి ఉందని, క్రీడల్లో రాణించి సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ గుప్త, గజ్వేల్ మాజీ జడ్పీటీసీ పంగా మల్లేశం, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్, సంక్షేమ సంఘం అద్యక్షులు ఆకారం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సుంచు యాదగిరి, ఆర్ అండ్ ఆర్ కాలనీ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గూడూరి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గూడూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**నమస్తే హైదరాబాద్ :** అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీని అనుసరిస్తే గోచి కట్టుకోవాలని, అంబేద్కర్ ను అనుసరిస్తే సూటు, బూటు వేసుకోవాలన్నారు. ఒక మాదిగ బిడ్డ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిందని, ఆమె ఎవరో కాదు నా సతీమణి అని అన్నారు. భార్యా పిల్లలను కూడా పట్టించుకోకుండా ఈ సమాజం కోసం పాటుపడ్డ మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తల్లి పేరు సక్పాల్ నా బిడ్డ పేరు పెట్టుకున్నానని, అంబేద్కర్ సతీమణి తీవ్రమైన పేదరికాన్ని ఎదుర్కొంటూ ఆయనకు సహకరించిందని, మహనీయులు పుట్టిన మాసం ఏప్రిల్ నెల నని , అందరూ అంబేద్కర్ మాలలు వెయ్యాలని అన్నారు. మాదాపూర్ గ్రామంలో పుట్టినందుకు గ్రామం గర్వపడే విధంగా బతికినానని, మందకృష్ణ మాదిగ అన్నట్లు నేను దళిత అల్లుడ్ని అని అన్నారు. ప్రతి ఇంటికి జై భీమ్ అని రాసి ఉండాలని, హెలిక్యాప్టర్ నేను ఎక్కితే వాళ్ల కళ్ళ మండినాయని,హెలిక్యాప్టర్ నే కొంటానని చెప్పినానని అన్నారు. మాదాపూర్ గ్రామ తలరాత మార్చి చూపిస్తానని, అంబేద్కర్ ను ఓడ గొట్టిన అణగారిన వర్గాల కోసమే బతికిండని,అంబేద్కర్ జయంతి దుర్గమ్మ పండుగ చేసినట్లు చేయాలని, మీరు వేసిన తెల్ల బట్టలు ఇట్లనే కనిపించాలన్నారు.మన మహనీయుల చరిత్రలను తర్వాత తరాలకు అందించాలని కోరుకుంటూ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాగాని హరి శంకర్ గౌడ్ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ...




**నమస్తే హైదరాబాద్ :** ఆలేరు పట్టణానికి చెందిన క్రీ.శే కొత్తూజు శ్రీధర్ చారి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో ఆ విషయం తెలుసుకున్న జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, 50కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా జనని స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ జరిగిన సంఘటన విషయములో చింతిస్తూ,రాబోయే రోజులలో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండదండాలుగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు పేరపు ఆనంద్ అధ్యక్షులు మైదాం భాస్కర్ చైర్మన్ కుంతావత్ కమలాకర్ కన్వీనర్ మరియు సంస్థ సభ్యులు జూకంటి సిద్దులు జూకంటి సంపత్ ఊళ్లోజు సురేష్ బల్ల హరీష్ జూకంటి క్రిష్ణ మద్దూరి శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంబు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవమ్...





**నమస్తే హైదరాబాద్ :** అనాజీపురం గ్రామంలో స్వయంబు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎం ఎల్ ఏ ఫైళ్ల శేఖర్ రెడ్డి హాజరయ్యారు, అలానే బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, జనగామం పాండు , బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త, డాక్టర్. ర్యాకల శ్రీనివాస్ , భువనగిరి మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ కల్యాణానికి హాజరు అయ్యి.. స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో అనాజీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బత్క అశోక్,బొల్లెపల్లి అరవింద్,నీలం సుదర్శన్,గోద మల్లయ్య గారు, ఎదునూరి లింగయ్య గారు, మాణిక్యం, రాచమల్ల సందీప్ మకోల్ శివ, శ్రీరాం శరత్ , బత్క నవీన్, దేవరబోయిన జంగయ్య ,కొండల్, లింగస్వామి,అభినయ్,మహేశ్,ఎదునూరి నరేశ్, తదితరులు పాల్గొన్నారు

## శంకర్పల్లి మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి...



**నమస్తే హైదరాబాద్ :** అంబేద్కర్ జయంతి ఉత్సవాలు శంకర్పల్లి మండలంలో ఘనంగా జరుపుకోవాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత తొండ యాదయ్య అన్నారు, శనివారం అయినా శంకరపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ పౌరులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు

## దళారులను నమ్మి మోసపోవద్దు:- ఆలేరు పి ఎస్ ఎస్ చైర్మన్ మోగులగాని మల్లేష్ గౌడ్




**నమస్తే హైదరాబాద్ :** ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కొల్లూరులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యాన్ని సజావుగా కొనుగోలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు గవ్వాల నరసింహులు, ఆరె మల్లేష్ గౌడ్, నాయకులు గాజుల దశరథ తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి...

### ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి



**నమస్తే హైదరాబాద్ :**
శనివారం రోజున కేంద్రంలో నీ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ గారి అధ్యక్షతన చర్చ గోష్టి కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు గార్లు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతనవక్ఫ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని దేశంలోని ఏ మత ప్రజలైనా తమ ధార్మిక వ్యవహారాల కోసం తాము సొంతంగా నిర్వహించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్తులు కల్పించుకోవడం రాజ్యం కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధమని దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు దేశంలో ఉన్నటువంటి లక్షలాది ఎకరాల వక్ఫ్ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసమే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఒక చట్టాన్ని చేసేముందు సంబంధిత సమాజంలో ఉన్నటువంటి మేధావులను ఇతర వర్గాలను సంప్రదించి వారి అభ్యున్నతి కోసం చట్టం చేయవలసిన కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో ఒక మతాన్ని అనగదొక్కే ఉద్దేశంతో ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని వారు అన్నారు పేద ముస్లిం అభ్యున్నతి కోసం తెచ్చామని చెప్పుకుంటున్న బిజెపి పాలకులు లిదేశంలోమైనార్టీల సామాజిక స్థితి అట్టడుగు స్థాయిలో ఉందని దళితులు ఆదివాసీల కంటే ఘోరమైనటువంటి పరిస్థితులలో మైనార్టీలు జీవిస్తున్నారని చెప్పిన జస్టిస్ సచార్ కమిటీ నివేదికను బుట్ట దాఖలు చేసిన ఈ పాలకులు మైనార్టీల అభ్యున్నతి కోసం కొత్తచట్టం తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరమని దేశవ్యాప్తంగా బిజెపి పోటీ చేసిన పార్లమెంట్ సీట్లలో ఒక్క ముస్లింకు కూడా పోటీకి నిల్పని ఈ మత తత్వ పాలకులు ముస్లింల అభివృద్ధి కోసం ఆలోచిస్తున్నామని చెప్పుకోవడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందనిఅన్నారు ఈ కార్యక్రమానికి హాజరైన పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, ప్రముఖ న్యాయవాది ఎం.ఏ. రహీం గారలు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన గత 12 సంవత్సరాల నుండి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిరంతరం ముస్లింలను బూచిగా చూపి తమ పబ్బం గడుపుకుంటున్నారని దేశంలో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తమైందని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాలుంటాయని నిరుద్యోగం పతాక స్థాయికి చేరిందని ప్రపంచంలోని 124 దేశాలలో ఆకలి సూచిలో భారతదేశం అట్టడుగున 104 వ స్థానంలో నిలిచిందని దేశమంతా కార్మికులు కర్షకులు పేదలు అన్నము రాజమచంద్రా అని అల్లాడుతున్న పరిస్థితులలో తమ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడం కోసం దేశ ప్రజల ఆలోచన బిజెపి పరిపాలన వైఫల్యాలపై పడకుండా ఉండడం కోసం నిరంతరం దేశంలో ఏదో ఒకచోట మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం బిజెపి పాలకులు చేస్తున్నారని ఇది గ్రహించి భవిష్యత్తులో బిజెపికి దేశంలోని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ఈ పరిస్థితులను మరిపించడం కోసం ఆర్టికల్ 370 35%ఖ% త్రిబుల్ తలాక్ లాంటి చట్టాలను చేసి ఇప్పుడు వక్స్ చట్టంపై పడ్డారని కార్పొరేట్ గా తొత్తు నరేంద్ర మోడీ ప్రభుత్వం భూములను చూస్తుందని దేశంలోని ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు ముస్లిం సమాజానికి అండగా నిలిచి ఈ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,
బట్టు రామచంద్రయ్య, ఏశాల అశోక్,మాటూరి బాలరాజు,మైనారిటీ నాయకులు అజీమ్, ఇక్బాల్ చౌదరి, షేక్ మీరా, లాయిక్ అహ్మద్,మజహర్ ప్రముఖ సామజిక నాయకులు కర్తాల శ్రీనివాస్, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ
కోమటిరెడ్డి రెడ్డి చంద్రారెడ్డి, బి.జయరాములు,మాయ కృష్ణ దయ్యాల నర్సింహా, ఏంఏ. ఇక్బాల్,పల్లెర్ల అంజయ్య, ఎస్ కే లతీఫ్ తదితరులు పాల్గొన్నారు

## వనజీవి రామయ్య మృతి పట్ల ఎమ్మెల్యే కూనంనేని సంతాపం



**నమస్తే హైదరాబాద్ :** ద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతి వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనయ్యానన్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని. ఒక వ్యక్తిగా ఉండి పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య కృషి స్ఫూర్తిదాయకమని ఆయన సేవలను కొనియాడారు. నేటి తరానికి రామయ్య ఆదర్శప్రాయుడని ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటని అన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి %ాఖ% సాబీర్ పాషా రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన రామయ్య ఆశయాలను నేటి తరం కొనసాగించాలని అన్నారు.

## అల్లాహ్ చూపిన దాన మార్గం.. వక్ఫ్

**నమస్తే హైదరాబాద్ :** మనుషులు చేయదగ్గ అత్యుత్తమ ధార్మిక కార్యక్రమం, బాధ్యత...దానం. అందుకే ఇస్లాం ఇలాంటి మంచి పనుల్ని ప్రోత్సహించింది. మనిషిలోని వ్యక్తిగత భావోద్వేగాలను, లోభత్వాన్ని తగ్గించి అతడిని ఉదారుడిగా మార్చింది. దైవ మార్గంలో ఖర్చు పెట్టేందుకు తమ ఆస్తులను దానం చేసే వారు ఎంతో ధన్యులని తెలిపింది. పుణ్యాత్ముల చేత విరివిగా దైవ మార్గంలో దానాలు చేయించింది. ఇలా దైవ మార్గంలో దానం చేసిన ఆస్తులనే వక్ఫ్ ఆస్తులుగా పేర్కొంది. 'వక్ఫ్' ఆస్తులుగా పిలిచే వాటిని దానాల రూపంలో స్వీకరించి పేదల సేవకు ఖర్చు చేయిస్తున్నది. 'ప్రజలంతా దేవుడి కుటుంబమే. ఎవరైతే ఆయన కుటుంబానికి ప్రయోజనం చేకూరుస్తారో.. వారే దేవుడికి ప్రీతిపాత్రులు' అని మహా ప్రవక్త (సఅసం) స్పష్టంగా ప్రవచించారు. 'మీరు అమితంగా ప్రేమించే వస్తువుల్ని అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టనంత వరకు మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు' అని ఖుర్ ఆన్ లో అల్లాహ్ పేర్కొంటున్నాడు. ఈ అయత్ అవతరించాక అబూ తల్హా అన్సారీ(రజీ) ఇలా అన్నారు... 'హుజూర్..నాకున్న ఆస్తిలో మధురమైన నీటిని అందించే బైరహ్ బావి గల తోట నాకు అత్యంత ప్రియమైనది. దాన్ని నేను అల్లాహ్ మార్గంలో దానం చేస్తున్నాను. దాన్ని మీ ఇష్టం వచ్చిన రీతిలో ఉపయోగించుకోండి' అని. దానికి మహా ప్రవక్త(సఅసం) సమాధానమిస్తూ... తోటలోని ఉత్పత్తిని మాత్రం దానం చేయమని ఆదేశించారు. ఈ దానం ఇస్లాంలో మొట్టమొదటి వక్ఫ్ దానంగా నిలిచిపోయింది.




ఈ వక్ఫ్ ఆస్తుల ద్వారా సామూహిక సంస్థలు, సామాజిక సంస్థలు తమ ఆశయాలను, లక్ష్యాలను బాగా నెరవేర్చుకుంటున్నాయి. ఇలా ఇస్లాం చరిత్రలో, సంస్కృతిలో వక్ఫ్ నాటి నుంచి నేటి వరకు కీలక పాత్ర పోషిస్తున్నది. వక్ఫ్ ద్వారా సామూహిక, ప్రజా సంక్షేమ సంస్థలు నెలకొల్పబడ్డాయి. మహా ప్రవక్త స్ఫూర్తితో దాదాపు సహాబీలందరూ తమకున్న ఆస్తిలో ఎంతో కొంత దైవ మార్గంలో వక్ఫ్ ఆస్తిగా మార్చి దైవ మార్గంలో దాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించారు. వక్ఫ్ కు దానం చేసే సంప్రదాయం హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ పాలనలో కొత్తగా మళ్లీ ప్రారంభమైంది. వక్ఫ్ కు దానంగా లభించే భూములకు కొందరు ముహాజిర్లను, అన్సారీలను ఆయన సాక్షులుగా నియమించారు. ఆనాటి నుంచి ప్రభుత్వం పెద్దయెత్తున వక్ఫ్ ఆస్తులను ఏర్పాటు చేసేది. వాటిలో కొన్నింటిని ప్రభుత్వమే ఏర్పాటు చేసేది. మరికొన్నింటిని అమీర్లు, సైన్యాధిపతులు, ఉమ్మత్ లోని ఇతర సంపన్నులు ఏర్పాటు చేసేవారు. వక్ఫ్ దానాలతో పాటు సాధారణ దానాల వల్ల దాతతో పాటు, స్వీకర్త కూడా పుణ్య ఫలితాలు పొందుతారు.– ముహమ్మద్ ముజాహిద్, 9640622076

## రాజపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ..



**నమస్తే హైదరాబాద్ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పర్యటించారు.రాజపేట మండలం పాముకుంట గ్రామంలో సిసి రోడ్డును, మల్లగూడెం గ్రామంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి,సీసీ రోడ్డును, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. సింగారం గ్రామంలో సీసీ రోడ్డును,బూర్గుపల్లి,బొందుగుల గ్రామాల్లో సీసీ రోడ్డును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ యాత్ర ను విజయవంతం చెయ్యాలి..అడ్వకేట్ ఎం. ఏ. రహీం



**నమస్తే హైదరాబాద్ :**
భువనగిరి పట్టణం లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మహనీయులు జయంతి వేడుకలు భాగంగా ముస్లిం మైనారిటీ %మీఖ% రహీం గారి ఆధ్వర్యంలో బాబా సహాబ్ అంబేద్కర్ కు పూల మల వేసి నివాళులు అర్పించరు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ఈ నెల 14 న నిర్వహించే బీమ్ యాత్ర ను విజయవంతం చెయ్యాలి అని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమం పొత్నాక్ ప్రమోద్ కుమార్. బర్రె జహంగీర్. బట్టు రామచంద్రయ.అనురాధ.ఇక్బాల్ చౌదరి.ఎండీ జహంగీర్.షైక్ మీరా. ఎండీ మజర్. ఖాజా అజీమ్ ఉద్దీన్.అక్తర్. అభిద్ అలీ. అమనాథ్. సిరాజ్. సలాద్దీన్. ఈరపాక నర్సింహా.ఇక్బాల్. అసద్. తదితరులు పాల్గున్నారు

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యం.



**నమస్తే హైదరాబాద్ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బంధువుల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అందిస్తున్న సన్న బియ్యంతో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య నిరుపేద కుటుంబ తో కలసి భోజనం చేశారు. గోళ్ళూరి కుమార స్వామి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ లో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.500 కె గ్యాస్,ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం లాంటి పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహణకు విరాళం అందించిన కొరిపల్లి శ్రీనివాస్



నమస్తే హైదరాబాద్ : ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పింజర జరమడుగు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమం కోసం 5,016రూపాయలను విరాళం అందజేశారు.
కే వి వి వి ట్రస్ట్ ద్వారా వారి తల్లితండ్రులు కూతురు జ్ఞాపకార్థంగా ( కొరిపల్లి వెంకయ్య వెంకటమ్మ కూతురు వేద సన్నిహిత ) పేరు నా ట్రస్టు ను ఏర్పాటు చేసి సేవే మార్గం సేవే లక్ష్యం అనే నినాదం తో ముందుకు సాగుతున్న ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ గారికి వారి కుటుంబ సభ్యులకు గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గద్దపాటి నాగరాజు కిన్నెర ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి పునఃప్రతిష్ట మహోత్సవం.

నమస్తే హైదరాబాద్ : :కోళ్లపడకల్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం లో విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా, వైభవోపేతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా పవిత్ర హోమాలు, యజ్ఞాలు, మరియు పునఃప్రతిష్ట పూజలు ప్రముఖ పండితుడు రాజు శర్మ నాయకత్వంలో నిర్వహించబడ్డాయి.ముందుగా ఆలయంలో గోవు పూజ కార్యక్రమం జరిపారు,ఇది గ్రామీణ సాంప్రదాయానికి చిహ్నంగా నిలిచింది.ఈ మహోత్సవాన్ని మల్లెల నందు తండ్రి శ్రీశైలం ఆధ్వర్యంలో,ఆలయం ప్రాంగణంలో నిర్వహించబడిన అన్నదాన కార్యక్రమం.విచ్చేసిన భక్తులకు సాదరంగా అన్నదానం చేయడం ద్వారా మానవతా విలువలకు మరోసారి నిదర్శనంగా నిలిచింది.అనంతరం,ఆలయ పునర్నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు చందా,విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించబడింది.ఈ పునఃప్రతిష్ట మహోత్సవంలో గ్రామ పెద్దలు,శ్రీ లక్ష్మి చెన్నకేశవ భజన మండలి,గ్రామ యువత మరియు స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారంతో పాల్గొన్నారు.ఈ మహోత్సవం ద్వారా భక్తి,భద్రత, ఐక్యత అనే విలువలు గ్రామంలో మరింత బలపడినట్టు ప్రతి ఒక్కరూ అభిప్రాయపడ్డారు.గ్రామ సముదాయ చైతన్యాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుంది.

# భీమ్ యాత్రను జయప్రదం చేద్దాం...

## మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

నమస్తే హైదరాబాద్ : ప్రిల్ 14న అంబేద్కర్ గారి జన్మదిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని నిర్వహించే భీమ్ యాత్రను విజయవంతం చేయాలని ఈ యొక్క భీమ్ యాత్రకు అంబేద్కర్ ఈస్టులో ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా అత్యధిక సంఖ్యలో వేలాదిగా తరలివచ్చి ఈ యొక్క భీమ్ యాత్రను విజయవంతం చేయాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య దోనకొండ రాములు ఇటుకల దేవేందర్ దుబ్బ రామకృష్ణ
ఈరపాక నరసింహ కర్తల శ్రీనివాస్ సిరిపంగ శివలింగం పడిగల ప్రదీప్ బర్రె నరేష్ నాగారం శంకర్ ఆకారపు లక్ష్మీనారాయణ వద్దిగళ్ల రాజు ముత్యాల లింగస్వామి కోళ్ల జాంగిర్ మంచాల మహేష్ తదితరులు పాల్గొన్నారు



# స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలపై వ్యూహరచన



నమస్తే హైదరాబాద్ : త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ తరపున పోటీ చేస్తున్న మర్రి ప్రకాష్ గెలుపు కొరకు
రాష్ట్ర మాల మహానాడు జాక్ కన్వీనర్ దామల సర్వయ్య తో ఇండియన్ మాల లాయర్ల అసోసియేషన్ %ు% అధ్యక్ష కార్యదర్శులు రెంటాల ఆనంద్, మర్రి ప్రకాష్ లతో పాటు తెలంగాణా ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల ఉమ్మడి జిల్లా బాద్యులు జంగం లక్ష్మణ్ రావు, జమ్మి జైపాల్, సి హెచ్ కనకయ్య లతో పాటు మాల జర్నలిస్టులు లనుండి డి నాగరాజు,అద్వకేట్స్ పిడతల రామ్మూర్తి, యూ రామకృష్ణ , కే విజయ్, డి రాకేష్ తదితరులతో సమ్మాలోచనలు జరపడం జరిగినది.యావత్ తెలంగాణ మాల లాయర్స్ అందరు మర్రి ప్రకాష్ గెలుపుకు కృషి చేసి స్టేట్ బార్ ఎన్నికల్లో మాలల సత్తా చూపించాలని దామల్ల సర్వయ్య ఆకాంక్షించారు. మాలలు సంగటితం కాకపోతే భవిష్యత్తులో అనేక రకాలుగా ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఉన్న మాల లాయర్లు ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు..
కార్యక్రమంలో దామాల సర్వయ్య ని ఇండియన్ మాల లాయర్ల తరపున మరియు తెలంగాణా మాల ఎంప్లాయిస్ మరియు జర్నలిస్టు ల తరపున సన్మానించడం జరిగినది.

# వనజీవికి నివాళులర్పించిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) నేతలు



నమస్తే హైదరాబాద్ : పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కలు నాటి హరిత వనాల పెంపుకు పునాదులు వేసిన వనజీవి రామయ్యకు టియుడబ్ల్యూజే( ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా వాసిగా ఈ ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి ఇతరులకు మొక్కలు నాటడం పై అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య అని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దరిపల్లి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి వనజీవి రామయ్య భౌతికకాయానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వనం వెంకటేశ్వర్లు తో పాటు , జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు కవి, రచయిత ప్రసేన్ , గోసుల నాగేశ్వరరావు, సుధాకర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం ....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**





నమస్తే హైదరాబాద్ : కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహించడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబుల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల పట్ల కమిట్మెంట్ ఉండే పాఠశాలలు రావాలని, తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలని మంత్రి స్కూల్ యాజమాన్యానికి తెలిపారు.
ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ 6 నెలల క్రితం వచ్చినప్పటికీ నేటికి చాలా మార్పు ఈ పాఠశాలలో వచ్చిందని, అందుబాటులో ఉన్న 6 ఎకరాల స్థలంలో స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ తయారు చేయడం ప్రశంసనీయమని ఎంపీ అభినందించారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో కేంబ్రిడ్జి కరికులంతో విద్యా బోధన తీసుకురావడం జరిగిందని అన్నారు.
అంతకుముందు స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్స్ట్రుమెంట్ ప్లే విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త మాజీ ఇస్రో మిషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. సుందర మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి అధికారులు, కరెస్పాండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

**Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..**